సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ కృషి శ్లాఘనీయం

- ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు -

విశాలాంధ్ర - తిరుపతి : సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ అవిరళ కృషి చేశారని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. డిస్కమ్ కార్పొరేట్ కార్యాలయం(విద్యుత్ నిలయం)లో బుధవారం ఉదయం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ దళిత జనోద్ధరణ ఉద్యమాల్లో జగ్జీవన్ రామ్ పాల్గొని, అంచెలంచెలుగా ఎదిగి సుదీర్ఘకాలంపాటు దేశ వ్యవహారాల్లో ప్రధాన పాత్ర పోషించడం గొప్ప విషయమన్నారు. ఆయన కేంద్ర వ్యవసాయశాఖా మంత్రిగా కొనసాగిన సమయంలో దేశంలో ఆహార సమస్య పరిష్కారానికి అహర్నిశలూ కృషి చేశారన్నారు. అలాగే రక్షణ మంత్రిగా వున్నపుడు బంగ్లాదేశ్ సమస్యను అత్యంత చాకచక్యంగా పరిష్కరించి, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించారన్నారు. సంస్థ ఉద్యోగులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ మార్గదర్శకాలకు అనుగుణంగా నేటి యువత సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, జాయింట్ సెక్రటరీ ఎ. రాధాజయశ్రీ, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, విఆర్కె రాజు, చంద్ర శేఖర్ రావు, గోపాలకృష్ణ, సురేంద్ర రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాబూజగజ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర- నాయుడుపేట: నాయుడుపేట పట్టణంలో పాతబస్టాండు వద్ద బాబూజగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని బాబూజగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ పేద దళిత కుటుంబంలో పుట్టి దళితుల హక్కుల సాధన కోసం అవిరామ కృషి చేసిన సంఘసంస్కర్తగా ఈ ఏకధాటిగా 30 ఏళ్ళ పార్లమెంటుకు ఎన్నికైన అఖండ నాయకుడిగా రికార్డులు సృష్టించి దేశానికి విశిష్ట సేవలు అందించిన వ్యక్తి మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించిన, దళితుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబూజగజ్జీవన్ రామ్ అనీ ఆయన సేవలను ఎప్పటికీ మర్చిపోలేని ఎమ్మెల్యే కిలివేటి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీ బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ రెడ్డి, ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి, వైసీపీ మండల కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, కట్టా వెంకటరమణారెడ్డి, కలికి మాధవరెడ్డి, నాయుడుపేట అర్బన్ సచివాలయ కన్వీనర్ చదలవాడ కుమార్, తిరుపతి ఎస్సీ సెల్ నాయకులు, నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ చేవూరు చెంగయ్య, రాష్ట్ర మహిళ కార్యదర్శి ఈద రత్నశ్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు పాపరెడ్డి చంద్రరెడ్డి, పాలేటి నాగార్జున, ధార రవి, షేక్ షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమం జగన్ కే సాధ్యం

కిలివేటి సంజీవయ్య ,ఎన్డిసిసి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి: పెళ్ళకూరు మండలంలో చాగనం లలితమ్మ భాస్కరరావు చార్ట్ టెస్టుబిల్ లో పొదుపు మహిళల ఆసరా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగన్ మాట తప్పుడు మడమతిప్పుడు మాట్లాడే విధానం స్పష్టంగా ఖచ్చితముగా ఉంటుందని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలియజేశారు. జగన్ చెప్పిన విధంగా మూడు విడతల్లో పొదుపు మహిళల కు వడ్డీ వేయడం జరిగింది. చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో అబద్దాలు చెప్తాడే తప్ప నిజం ఏమాత్రం ఏ రోజు రాజకీయంలో చెప్పలేదని ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలియజేశారు మహిళల యొక్క అభివృద్ధి జగన్ యొక్క లక్ష్యమని తెలియజేశాడు. పొదుపు మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబంతో పాటు రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందనితెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిలా, సుధారాణి, మండల్ కన్వీనర్ మారాబత్తిన సుధాకర్, చైతన్య కృష్ణారెడ్డి,, రఘు నాయుడు, అట్ల కృష్ణయ్య, కుమారస్వామి, వెళ్ళుమోహన్, ముని రాజా, సిసి కృష్ణ, పొదుపు మహిళలు పాల్గొనడం జరిగింది.

గడపగడప మన ప్రభుత్వంలో కిలివేటి సంజీవయ్య, ఎన్డిసిసిబి చైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి: పెళ్లకూరు మండలంలోని దిగు చావాలి గ్రామంలో మంగళవారం మండల ఎంపీపీ శేఖర్ రెడ్డి ,జెడ్పిటిసి నాన్నం. ప్రిస్కిలా, గృహసారధుల మండల కన్వీనర్ రఘునాయుడు ఆధ్వర్యంలో, సూళ్లూరుపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్, కిలివేటి. సంజీవయ్య ,ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగినది. గ్రామంలోని మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు, అనంతరం శాసనసభ్యులు వాలంటీర్లకు సమావేశం నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రజలందరికి అందేలా చూడాలని సూచించారు, మండల నాయకుల తో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు ఎవరికి ఎంత అందాయి , ఈ పథకాలుఎవరు ఇస్తున్నారు, ఇదే సంక్షేమము కొనసాగాలన్న, మీ కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నా ,తిరిగి జగనన్ననే గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల ప్రెసిడెంట్ సుధాకర్, చైతన్య కృష్ణారెడ్డి, మధు నాయుడు, సురేష్ రెడ్డి ,ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: జేడీ రాజశేఖర్

విశాలాంధ్ర- సత్యవేడు: టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ టిడిపి నాయకుడు జేడీ రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం సత్యవేడులో ఇంటింటికి మీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా తొలుత స్థానిక గంగ మిట్ట ఆలయం వద్ద నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అక్కడి నుంచి ఇంటింటికి తిరుగుతూ టీడీపీ హయాంలో సత్యవేడులో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను, ఈ నాలుగేళ్లలో సత్యవేడు నెలకొన్న సమస్యలను తెలియజేస్తూ, కరప్రతాలు పంపిణీ చేస్తూ గడపగడపలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు సమస్యలు వెల్లువెత్తాయి. ఈ నాలుగేళ్లుగా పడుతున్న ఇబ్బందులను ప్రజలు జేడీ రాజశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. అందరి సమస్య వింటూ తాను ఉన్నాని భరోసా కల్పిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం మీడియాతో జెడి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న రావణ రాజ్యాన్ని సాగనంపి రామరాజ్యం కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసే వరకు ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త, నాయకుడు విశ్రమించకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీబీఎస్ రెడ్డి, రోశయ్య, మల్లికార్జున్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, గోవింద్ స్వామి, లోకయ్యరెడ్డి, వాసు, రాదయ్య, బాబు యాదవ్, హేమభూషణం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగళంలో మట్టి రోడ్డుకు మహర్దశ

- రూ.20లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణంకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి రూరల్ మండలం మంగళం పంచాయతీలో మట్టి రోడ్లకు మహర్దశ కలిగింది. తుడా ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్ల నిర్మాణంకు భారీగా నిధులు విడుదల చేయడంతో మట్టి రోడ్లు అన్నీ సిమెంట్ రోడ్లు గా మారుతున్నాయి. తాజాగా మోడల్ కాలనీ ఏర్పాటైనప్పటి నుంచి మట్టి రోడ్డుపై వర్షం కురిసినప్పుడల్లా బురద మయమై నడవలేక ఇబ్బంది పడుతున్నారు. స్థానికుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రూ.20 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణంకు బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ చిలమ ంద మునికృష్ణతో కలిసి ఎమ్మెల్యే చెవిరెడ్డి జేసీబీ ఆపరేట్ చేసి పనులు ప్రారంభం చేశారు. సుదీర్ఘ కాలంగా మట్టిరోడ్డుతో అవస్థలు పడుతుండగా ఆ సమస్య తీరడంతో స్థానికులు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల కృతజ్ఞతతో స్వచ్ఛందంగా మేడలపై నిలుచుని పూల వర్షం కురిపించారు.

భూమనకు ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి జన్మదినంను పురస్కరించుకుని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారంపద్మావతి పురంలోని భూమన ఇంటికి చేరుకున్న చెవిరెడ్డి శత్రువుకు కూడా హాని తలపెట్టని మంచి హృదయం కలిగిన భూమనకు నిండు నూరేళ్ల జీవితం ప్రసాదించాలని భగవంతున్ని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

డా.బాబుజగ్జీవన్‌రామ్ , డా.బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలేలు కారణజన్ములు : ఉప ముఖ్యమంత్రి

అట్టడుగు వర్గాల రాజకీయ ,ఆర్థిక ఎదుగుదలకు కృషి చేసిన మహానుభావుడు: ఆర్. కె. రోజా

ఆదర్శప్రాయుల జీవితాలను ఆచరించడమే మనమిచ్చే ఘన నివాళి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : డా.బాబు జగ్జీ వన్ రామ్ , డా.బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలేలు కారణజన్ములని, బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని రిజర్వేషన్ల అమలకు నాంది పలికారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె. నారాయణస్వామి అన్నారుభారత మాజీ ఉప ప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలను తిరుపతి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బాబు జగ్జీవన్ రామ్ పార్కులో గల విగ్రహానికి రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, పర్యాటక శాఖ మంత్రి , జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ , అధికారులు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. బాబు జగ్జీవన్ రామ్ పార్కు వద్ద పర్యాటక, క్రీడా, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్ కే రోజా మాట్లాడుతూ. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘసంస్కర్తగా, పరిపాలన దక్షుడిగా అఖండ భారతానికి విశేష సేవలందించిన గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని ఆయన అడుగుజాడల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారని అన్నారు. పరిపాలనాదక్షుడిగా ఆంధ్రరాష్ట్ర ప్రజలు రాష్ట్ర ముఖ్య మంత్రిని జగన్మోహన్ రెడ్డిని భావిస్తున్నారు. అనంతరం స్థానిక డా.బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి , సభాధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి, అతిథులుగా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, అడిషనల్ ఎస్పీ కులశేఖర్, వివిధ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతిని వెలిగించి సభను ప్రారంభించి పాల్గొన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ మాట్లాడుతూ బలహీనవర్గాలు ఐకమత్యంగా ఉండాలని ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని రిజర్వేషన్లు అమలులో లేని కాలంలోనే గుర్తించిన మహానుభావులని అన్నారు. నేడు రాజ్యాంగం బలహీన వర్గాల నుండి రచించబడి అమలవుతున్న విషయం మనకు తెలిసిందేనని అన్నారు. విద్య సంపదకు మూలమని , మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు బలహీన వర్గాలకు అమలు చేస్తున్నారని అన్నారు. ఆనాడు వీరు ఉన్నత చదువులు చదవబట్టే బలహీనవర్గాల కు అండగా నిలిచి రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. ఐకమత్యంతో ఉండి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు అండగా నిలచి నేడు ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం , పేదలకు ఇళ్ల స్థలాలు వంటివి అందించి జగనన్న కాలనీలు కావని పట్టణాలు అని అండగా నిలుస్తున్నారని అన్నారు. పవిత్ర భారత దేశంలో చదువుతోనే సంపద సృష్టించబడుతుందని నమ్మిన మన ముఖ్యమంత్రి పేదల చదువుకు పెద్దపీట వేస్తున్న విషయం మనకు తెలిసిందేనని అన్నారు. ప్రతి పేదవాడు చదవాలని ఆలోచనతో కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటే ఎంతో ఇష్టమైందని డా.బాబు జగ్జీ వన్ రామ్ , డా.బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలేలు అని అన్నారు. ఆ కాలంలోనే జీవితాల నుండి తెలుసుకున్న సంఘటనలపై ప్రశ్నించడం వల్లనే గొప్పవాళ్లుగా కీర్తించబడ్డారని నేడు బలహీన వర్గాలకు ఆదర్శం గా నిలిచారని అన్నారు. చదువుకున్న రోజులు రెండు కుండల సిద్ధాంతాన్ని వ్యతిరేకించారని , బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం , కలకత్తా విశ్వవిద్యాలయం లో విద్యనభ్యసించారని అన్నారు. డా.బాబు జగ్జీ వన్ రామ్ విద్య ఉండబట్టే ప్రశ్నించే తత్వం వస్తుందని గ్రహించిన వ్యక్తి అని అన్నారు. అతి చిన్న వయసులోని భారత ఉప ప్రధానిగా , పలు శాఖల మంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసే అనేక మార్పులు తీసుకువచ్చిన ఘనత ఆయనదేనని రక్షణ శాఖ మంత్రిగా బెంగాల్ సమస్యను పరిష్కరించడం, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం తీసుకురావడం నేడు పెరుగుతున్న జనాభాకు ఆహార ధాన్యాల కొరత లేకుండా చేశారని ఇలా ఎన్నో శాఖలలో ఉపాధి కార్మిక శాఖ పునరావాసం తంతితపాల రైల్వే వంటి వాటికి క్యాబినెట్ మంత్రిగా వ్యవహరించారని అన్నారు. ఇలా ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించిన ఆయన మనకు ఆదర్శప్రాయంగా నిలిచారని దాన్ని మన%శీ% అనుసరించాలని అన్నారు. డా.బాబు జగ్జీ వన్ రామ్ భవన్ అభివృద్ధికి మరిన్ని నిధులు విడుదల చేయాలని కోరిన మేరకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి , జిల్లా కలెక్టర్. ఎస్. సి . వెల్ఫేర్ అధికారి చెన్నయ్య సభకు వ్యాఖ్యాతగా వ్యవహరించగా , పలు సంఘాల నాయకులు నరేంద్ర బాబు , వెంకటరత్నం, రాజా , సంధ్య మధు , విజయ్ కుమార్ లు డా.బాబు జగ్జీ వన్ రామ్ జీవిత విశేషాలను వివరించి అతిథులను సన్మానించారు.

ఎస్వీయూలో ఘనంగా భూమన జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం యూనివ ర్సిటీ మెయిన్ బిల్డింగ్ వద్ద జరిగిన పుట్టినరోజు వేడుకలకు కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు కొల్లి రఘురామిరెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, టీచింగ్ అసిస్టెంట్ ఐఎస్ కిషోర్, డివిజన్ నాయకులు శీను, ద్వారక చౌదరి, మధు సుధాన నాయుడు, బలరామిరెడ్డి, ,రఘు నందన్ గౌడ్, శ్రీనివాసులురెడ్డి, కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరై సుమారు 25 కేజీలు కేకును కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధి పథంలో నడుపుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ కరోనా కష్టకాలంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అండగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరిని తన కుటుంబం సభ్యుడిగా భావించి ప్రతిక్షణం ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రజలను కాపాడుకుంటూ అనేకమైన సేవలను అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నారన్నారు. అదే కోవలో ఆయన తనయుడు ఉప మేయర్ భూమన అభినయ్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ తిరుపతిని ఆంధ్రప్రదేశ్ లోనే కనివిని ఎరగని రీతిలో మాస్టర్ ప్లాన్ రోడ్లు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. వారి నాయకత్వంలో తిరుపతి ప్రజలందరూ సంతోషాలతో ఉంటారని, వారి కుటుంబానికి ప్రజలకు సేవ చేసే విధంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భువన అభినయ్ రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం నాయకులు ,ముని ,నరేష్ ,సాయి, వినోద్ ,చందు, గౌతమ్ ,కోవిద్ , రాజేష్ ,పవన్ ,ఉజ్వల్ ,హేమ, హేమచంద్ ,లిఖిత్ ,అభిలాష్, పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చిల్లకూరు: త్వరలో ప్రారంభం కానున్న వైఎస్సార్ కాంగ్రెస్ నూతన కార్యక్రమం మా నమ్మకం నువ్వే జగన్ కు సంబంధించిన పత్రాలను, సామగ్రిని శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాదరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మన్నెం శీనయ్య, వైఎస్ యంపిపి పోలుబోయిన చెంగయ్య, తొణుకుమాల యంపిటిసి ఎల్లసిరి జానకి రామ్, కడివేడు మనోజ్ రెడ్డి, ఓడూరు బాలకృష్ణ రెడ్డి, బల్లవోలు దువ్వూరు కిరణ్ రెడ్డి, తూర్పు కనుపూరు ఒబ్బాయి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు ప్రభుత్వాసుపత్రిలో రోగుల ఆకలి కేకలు

విశాలాంధ్ర- సత్యవేడు: ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయి చికిత్స పొందే ఇన్ పేషెంట్లకు భోజనం అందించాలన్న లక్ష్యంతో ప్రారంభమైన భోజనం కార్యక్రమం రెండు నెలలకే నీరుగారి పోయింది. ఈ ఏడాది ఫిబ్రవరి 2న ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా ఆస్పత్రిలో రోగులకు భోజన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఉదయం ఎనిమిది గంటలకు అల్పాహారం, మధ్యాహ్నం ఒంటిగంటకు భోజనం, రాత్రి 8 గంటల సమయానికి రోగులకు భోజనం అందించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రోగులకు భోజన సరఫరా కోసం పుత్తూరుకు చెందిన శివయ్య అనే వ్యక్తి టెండర్ల ద్వారా భోజన కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా, ఆచరణలోకి వచ్చేసరికి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు సమయానికి ఆహారం అందని పరిస్థితి ఏర్పడింది. రెండు నెలల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో భోజన కార్యక్రమాన్ని ఆర్భాటంగా ప్రారంభోత్సవం చేసిన నెలరోజులు తిరగకముందే చతికిలాపడుతోంది. సంబంధిత వైద్యాధికారుల పర్యవేక్షణ లోపించడంతోపాటు ఏజెన్సీ కూడా దీన్ని పట్టించుకోకపోవడంతో ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో భోజన కార్యక్రమం సక్రమంగా అమలు కాని పరిస్థితి ఎదురవుతుంది. ఇందుకు బుధవారం మధ్యాహ్నం రెండున్నర గంటలైనా కూడా భోజనం అందలేదు. దీంతో పలువురు రోగులు ఆకలితో విలవిలాడారు. కొందరు ఎదురుచూసి చూసి బయటికి వెళ్లి హోటల్ల నుంచి భోజనం తీసుకొచ్చి తిన్నారు. ఈ ఒక్కరోజే కాదు తరచూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా వైద్యాధికారులు దీనిపై స్పందించి సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిలో తరచూ తలెత్తుతున్న ఆకలి కేకలను నివారించేందుకు భోజన కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేటట్టు తగు చర్యలు తీసుకోవాలని పలువురు రోగులు కోరుతున్నారు.

ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



విశాలాంధ్ర -కోట: మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వజయంతి వేడుకలు తాసిల్దార్ కార్యా లయంలో బుధవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా తాసిల్దార్ పద్మావతి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి సంఘసంస్కర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోడిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జునరావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు' ను విజయవంతం చేద్దాం

జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ పిలుపు

యువత క్రికెట్ కిట్ కు రూ.30 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: పిచ్చాటూరు మండలంలోని వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేద్దామని జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పిచ్చాటూరు మండలం కీలపూడి సచివాలయం పరిధిలోని నీరువాయి లో నిర్వహించిన వాలంటీర్లు, గ్రామ సారథులు, సచివాలయ కన్వీనర్ల అవగాహన సమావేశంలో సుమన్ పాల్గొన్నారు. మొదటగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సుమన్ గజమాలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని 10 గ్రామ సచివాలయాల్లో ఈ సమావేశాలు రేపటితో పూర్తి చేసి శుక్రవారం 'జగనన్న మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించాలన్నారు. వాలంటీర్లు, గృహ సారథులు ఈ కార్యక్రమం ద్వారా చేపట్టవలసిన పనులను సమన్ వివరించారు. పార్టీ ముఖ్య నేతలు ప్రతి ఒక్కరు సమిష్టిగా ఉండి గృహ సారథులకు, వాలంటీర్లకు, సచివాలయ కన్వీనర్లకు సహకరించాలని కోరారు యువతకు రూ.30 వేలు ఆర్థిక సాయం నీరువాయి లో యువత క్రికెట్ కిట్ కొనుగోలుకు రూ.30 వేలు నగదును అందిస్తున్నట్లు కోనేటి సుమన్ ప్రకటించారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా, అనవసర గొడవలు జోలికి వెళ్లకుండా సన్మార్గంలో నడుచుకోవాలని సుమన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కె.వి భాస్కర్ నాయుడు, విద్యార్థి విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజేంద్ర, సచివాలయం మండల కన్వీనర్ తోప్పయ్య, వైస్ ఎంపీపీ నాగభూషణమ్మ, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, నాయకులు పాల పద్మనాభం, చలపతి రాజు వెంకటేష్, మోహన్, చంగల్రాయ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, కిరణ్ కుమార్ గోవిందస్వామి శేఖర్ అన్బు తదితరులు పాల్గొన్నారు.

క్షేమంగా వెళ్ళి చిన్నారిని ఆరోగ్యంగా తీసుకురండి: మంత్రి ఆర్కే రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గంలోని నగిరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మహేష్ ఏడు నెలల కూతురికి ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత నగరి: మంత్రి ఆర్కేరోజా నగరిలోని తమ క్యాంపుకార్యాలయంలోబాధితులకు బుదవారం ముఖ్యమంత్రి సహానిధి చెక్కును అందజేశారు. తమ చిన్నారి బేబి రుద్రాంక్షి (ఏడు నెలలు) బైలియరి అట్రిసియం తో బాధపడుతోందని ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించాలని డాక్టర్ కలవగుంట మహేష్ మంత్రిగారిని కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా కలిసి చిన్నారి యొక్క ఆరోగ్యపరిస్తిని వివరించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారి పాప ఆపరేషన్ కోసం అవసరమైన రూ. 22లక్షల నగదును మంజూరు చేయించారు. బుదవారం నగరిలోని క్యాంపు కార్యాలయంలో చిన్నారి యొక్క తండ్రి డాక్టర్ మహేష్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును వారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు శ్రీమతి ఆర్కేరోజా పాపకు అవసరమైన వైద్యం చేయించాలని, డాక్టర్ రేలా ఇంస్టిట్యూట్ అండ్ మెడికల్ సెంటర్ , చెన్నై, ఆసుపత్రి నిర్వాహకులతో సైతం మాట్లాడామని, పాప ఆగోగ్యంగా తిరిగి ఇంటికి చేరుతుందని మనసారా దీవించి డాక్టర్ గా ఎందరినో ఆదుకున్న మీ పాపకి మంచేజరుగుతుంది అని వారికి ధైర్యం చెప్పి చెక్ ను అందజేశారు.

9న జీ తెలుగు సూపర్ క్వీన్ 2 ప్రారంభోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి: జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న పదిమంది నటీమణులతో ప్రముఖ టెలివిజన్ ఛానల్ జీ తెలుగు 'సూపర్ క్వీన్' అనే రియాలిటీ షోను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల అపూర్వ ఆదరణతో విజయవంతమైన ఈ రియాలిటీ షో రెండో సీజన్ మరోసారి ఈనెల తొమ్మిదో తేదీన ప్రారంభిస్తూ ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. ప్రేక్షకులకు వినోదం పంచుతూనే టైటిల్ కోసం పదిమంది మహిళామణుల మధ్య జరిగే పోరాటమే సూపర్ క్వీన్ 2. అని, ఏప్రిల్ 09న మధ్యాహ్నం 12 గంటలకు ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుందన్నారు. సూపర్ క్వీన్ 2, ఏప్రిల్ 16 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, జీ తెలుగులో చానల్లో ప్రసారం కానందని చెప్పారు. ఈ సీజన్లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహాసిని వంటి బుల్లితెర నటీమణులతోపాటు తన డ్యాన్స్తో అభిమానులను సంపాదించుకున్న కండక్టర్ ఝాన్సీ కిరీటం కోసం పోటీ పడనున్నారని వివరించారు.

" మహిళా ఉత్పత్తులతో కళ కళ లాడుచున్న డ్వాక్రా బజార్ "

విశాలాంధ్ర- తిరుపతి : వివిద రాష్ట్రాలు మహిళా ఉత్పత్తులతో తిరుచానూరు డ్వాక్రా బజార్ నందు అమ్మకాలు విరివిగా జరుగుచున్నవని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలణా సంస్థ (సెర్ప్), జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లోతిరుపతి శ్రీవారి సన్నిధిలో అఖిల భారత డ్వాక్రా సదస్సు శిల్పారామం నందు ఏర్పాటు చేయడమైనదని తెలియ జేశారు. ఈ డ్వాక్రా బజార్ నందు అన్నీ రాష్ట్రాల మహిళా సభ్యులు ఉత్పత్తి చేసే ప్రత్యేక వస్తువులు, వస్త్రాల అమ్మకాలు 175 స్టాల్స్ నందు జరుగుచున్నవని పేర్కొన్నారు. ఈ స్టాల్స్ నందు ఎనిమిది రోజులలో రూ.78.4 లక్షలు వ్యాపారం జరిగినది తెలియజేసారు. అన్ని రాష్ట్రాల ప్రత్యేకను చాటే వస్తువులు, ఆభరణాలు, వస్త్రాలు అందుబాటులోకి తెచ్చినందుకు కొనుగోలు దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

డా.బాబు జగ్జీ వన్ రామ్ కారణజన్ములు : సబ్ రిజిస్టర్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని బుధవారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు ఈ కార్యక్రమం చేపట్టారు అనంతరం సబ్ రిజిస్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆదర్శప్రాయుల జీవితాలను ఆచరించడమే మనమిచ్చే ఘన నివాళి: అర్పించారు ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ సుబ్రహ్మణ్యం అంబేద్కర్ ట్రస్ట్ భవన్ కార్యదర్శి అపరంజి ,ట్రస్ట్ భవనం కోశాధికారి కుప్పయ్య మాట్లాడుతూఏప్రిల్ 05, డా.బాబు జగ్జీ వన్ రామ్ డా.బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావ పూలేలుకారణజన్ములని బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని రిజర్వేషన్ల అమలకు నాంది పలికారని అన్నారుభారత మాజీ ఉప ప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలను పుత్తూరులో ఘనంగా నిర్వహిం చారు బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘసంస్కర్తగా, పరిపాలన దక్షుడిగా అఖండ భారతానికి విశేష సేవలందించిన గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారుఏప్రిల్ మాసం అంటే ఎంతో ఇష్టమైందని డా.బాబు జగ్జీ వన్ రామ్ డా.బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే లు అని అన్నారు. ఆ కాలంలోనే జీవితాల నుండి తెలుసుకున్న సంఘటనలపై ప్రశ్నించడం వల్లనే గొప్పవాళ్లుగా కీర్తించబడ్డారని నేడు బలహీన వర్గాలకు ఆదర్శం గా నిలిచారని అన్నారు. చదువుకున్న రోజులు రెండు కుండల సిద్ధాంతాన్ని వ్యతిరేకించారని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం కలకత్తా విశ్వవిద్యాలయం లో విద్యనభ్యసించారని అన్నారు. డా.బాబు జగ్జీ వన్ రామ్ విద్య ఉండబట్టే ప్రశ్నించే తత్వం వస్తుందని గ్రహించిన వ్యక్తి అని అన్నారు. అతి చిన్న వయసులోని భారత ఉప ప్రధానిగా పలు శాఖల మంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసే అనేక మార్పులు తీసుకువచ్చిన ఘనత ఆయనదేనని రక్షణ శాఖ మంత్రిగా బెంగాల్ సమస్యను పరిష్కరించడం వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం తీసుకురావడం నేడు పెరుగుతున్న జనాభాకు ఆహార ధాన్యాల కొరత లేకుండా చేశారని ఇలా ఎన్నో శాఖల లో ఉపాధి కార్మిక శాఖ పునరావాసం తంతిత పాల రైల్వే వంటి వాటికి క్యాబినెట్ మంత్రిగా వ్యవహరించారని అన్నారు. ఇలా ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించిన ఆయన మనకు ఆదర్శప్రాయంగా నిలిచారని దాన్ని మన%శీ% అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళితల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, పుత్తూరు ఎంపీపీ మునువేలు ప్రభాకర్ కౌన్సిలర్ బాలమురుగన్ వేణు గౌరీ శంకర్ నాగేంద్ర, సుదర్శన, విజయ్ కుమార్ సెల్వరాజ్ ,కృష్ణమూర్తి మురళి రాజ్ కుమార తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటీ, రామచంద్రాపురం, దక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

సమస్యలు పరిష్కారానికి గడపగడపకు కార్యక్రమం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు: సమస్యల పరిష్కారానికే గడపగడప కు కార్యక్రమం చేపట్టినట్లు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే చిత్తూరు నగరంలోని 34 డివిజన్ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అన్న విషయం ఆరా తీశారు. నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా స్థానికులు వీధిలైట్లు డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముదా. కార్పొరేషన్ అధికారులు వైసిపి నేతలు కార్యకర్తలు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం వార్డుబాటలు నిర్వహిస్తున్నాం:టిడిపి

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ పరిధిలోని 17 18 19 వార్డులలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది వార్డులలో ప్రజలతో మమేకము అవుతు ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది వైయస్సార్ పార్టీ ప్రభుత్వం మన రాష్ట్రంలో అధికారంలోకి రావడం వలన ఎక్కడ చూసినా దౌర్జన్యాలు దుర్మార్గాలు వేధింపులు అక్రమ కేసులు సామాన్యులపై అధికమైనాయిని టిడిపి నాయకులు ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ వార్డులలో తిరుగుతుంటే ఎక్కడ చూసినా సమస్యలు ప్రజల నుండి ఎదురవుతున్నాయన్నారు వార్డులలో మౌలిక వసతులు సైతం ప్రజలకు వైయస్సార్ పార్టీ ప్రభుత్వం కల్పించిన పాపాలు పోలేదన్నారు వార్డులలో అనేకమంది పెన్షన్ కు అర్హత ఉన్న లబ్ధిదారులు ఉన్నప్పటికీ వివక్షతో వైఎస్సార్ పార్టీ ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల దాహార్తి తీర్చాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశవమూర్తి సుబ్రహ్మణ్యం రాజు సివిరెడ్డి సయ్యద్ సుహేల్ భాష సద్దాం రమణ దేశాధి ప్రకాష్ సుబ్బన్న మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ ఆదరించండి :వెంకటేగౌడ

విశాలాంధ్ర - గంగవరం: రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో వైఎస్ ర్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే వెంకట్ గౌడ అన్నారు.బుధవారం అయన మండల కేంద్రం లో జరిగిన యు. ఎస్. అర్ ఆసరా వారోత్తవల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఇందులో భాగంగా నేడు జరిగిన "ఆసరా" మూడవ విడత వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై 1065 స్వయం సహాయక సంఘాలకు గాను 10222 మంది సభ్యులకు సంబంధించిన రూ.10,35,29,329/-ల మెగా చెక్కును, ఎమ్మెల్యే వెంకితే గౌడ జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తో కలిసి పంపిణీ చేయడం జరిగింది.అలాగే ఉన్నతి ఋణాల క్రింద 150 సంఘాలకు 372 మంది సంఘ సభ్యుల ఖాతాలకు రూ.1,78,67,000/-ల చెక్కును అందజేయడం జరిగింది.రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా బలపడేందుకు వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, వైయస్సార్ సున్నావడ్డీ పథకాలను ప్రవేశపెట్టారు సీఎం వైఎస్ జగన్.. ఈ పథకాల ద్వారా లబ్ధి పొందిన మహిళలు నేడు తమ ఆర్థికాభివృద్ధికి బాటలు వేసుకుంటున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పుంగనూరు: బాబు జగజీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను పట్టణంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఇవ్వాలనిపించి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దళిత సంఘాలు మాట్లాడుతూ జగజీవన్ రామ్ దళిత బిడ్డల కోసం నిరంతర పోరాటం చేయడం జరిగిందని ఆయన తన జీవితాన్ని దళితుల అభివృద్ధి కోసం అంకితం చేయడం జరిగిందన్నారు 1930 సంవత్సరంలో సత్యాగ్రహ ఉద్యమం చేపట్టి ప్రజల పక్షాన నిలబడడం జరిగిందని 27 ఏళ్ల వయసులోనే 1935లో బీహార్ నుంచి ఎమ్మెల్యేగా మొదట గెలడంతోపాటు ఆయన పార్టీ తరఫున 15 మందిని పోటీ చేయించి 15 మందిని గెలిపించుకోవడం జరిగిందన్నారు అప్పటినుంచి ఓటమి ఎరగని నాయకుడిగా 1986 వరకు 50 సంవత్సరాలు పాటు పార్లమెంటు సభ్యునిగా కొనసాగి ప్రపంచ రికార్డులు సొంతం చేసుకోవడం జరిగిందన్నారు అలాంటి మహోన్నత వ్యక్తి జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింలు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఆర్ అశోక్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు దళిత సభ్యులు సుబ్రమణ్యం నాగభూషణం గంగిరెడ్డి వెంకటరమణ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్ రావు జయంతి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు పులిచెర్ల మండలం కల్లూరు మినీ గ్రంథాలయంలో బుధవారం మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో బీడీసీ నిర్వాహకులు రెడ్డి హబీబ్, రఫీ, ఫిరోజ్, అజీజ్, మహమ్మద్, ఫయాజ్, రెడ్డి మరియు పుస్తకపాఠకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాములకు కళ్యాణోత్సవం పూజలు



విశాలాంధ్ర-గంగాధరనెల్లూరు : మండలంలోని కొండేపల్లె పంచాయతీ పద్మాపురం గ్రామ సమీపంలో గల శ్రీ సంజీవరాయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణోత్సవం పూజలను వైభవంగా నిర్వహించారు . శ్రీరామనవమి సందర్భంగా బుధవారం ఆలయ మూలవిరాట్టు సంజీవరాయ స్వామి, విఘ్నేశ్వర, నవగ్రహ, నాగదేవతలకు అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులైన సీతారాములకు పట్టువస్త్రాలు, పూలహారాలతో అలంకరణలు చేసి , అర్చకులు వేదమంత్రాలు నడుమ కళ్యాణోత్సవం వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈపూజలకు పంచాయతీ పరిధిలోని వారే కాకుండా , మండలంలోని వివిధ గ్రామాల వారితోపాటు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సిటీ నుండి తరలివచ్చిన భక్తులకు ఆలయంలో అన్నదానం చేశారు. బాగతారణి జ్యోత్స్న శ్రీమద్రామాయణ హరికథ కాలక్షేపం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తాలూరు గోపాల్ నాయుడు, గ్రామపెద్దలు, గ్రామస్తులు ,అర్చకులు , పలువురు భక్తులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్

విశాలాంధ్ర -చిత్తూరు : పేద వర్గాల కోసం శ్రమించిన సంస్కరణ యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా చిత్తూరు లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి సిపిఐ, దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1935 సంవత్సరంలో అంటరాని వారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెన్ లీగ్ స్థాపించారన్నారు. భారత దేశంలో బ్రిటిష్ వలసవాద సంకెళ్ళు తెంపి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని సామాజిక సమానత్వం స్వేచ్ఛా అంటరానితనం కలనిర్మూలన నిర్మించాలని జీవితాంత కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి జనార్దన్, నగర కార్యదర్శి గోపీనాథ్, దళిత కుల పోరాట సమితి జిల్లా నాయకులు దాసరి చంద్ర , రఘు మహిళా నాయకులు జయలక్ష్మి, రమాదేవి, లత, ప్రియా పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: డ్వాక్రా మహిళా సంఘాలకు రుణాలు మాఫీలో భాగంగా ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన పట్టణంలోని ఎన్ ఎస్ పేట బసవరాజ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో డ్వాక్రా జిల్లా పిడి డి ఎం సి తులసి మండల ఏపీఎం రవికుమార్ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ భూగర్భ ఘనులు విద్యుత్ శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తంబాలపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళా సంఘాల కు రుణమాఫీ కి సంబంధించిన ఆసరా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది మండలం నుండి ఈ సభకు భారీగా తరలివచ్చిన మహిళా సభ్యులను పార్టీ నాయకులు కార్యకర్తలును ఉద్దేశించి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తాను అని చెప్పి మహిళలను మోసగించడంతో ఈ ఆసరా పథకం పుట్టిందని పేర్కొనడం జరిగింది. ఈ ఆసరా పథకం ద్వారా ఇప్పటికీ మూడు విడతలుగా మహిళా సంఘాల రుణాలను మాఫీ చేయడం జరిగిందని నాలుగో విడతతో పూర్తిగా మహిళ రుణాలు మాఫీ కావడం జరుగుతుంది ఇప్పటివరకు మన చిత్తూరు జిల్లాలో ఆసరా కింద రాష్ట్ర ప్రభుత్వం 1200 వందల కోట్లు రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు 45 నుండి 60 సంవత్సరాలు ఉన్న మహిళలకు చేయూత కింద 75 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవడం జరుగుతున్నదని తెలియజేశారు . సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించడంతో పాటు మహిళల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముందుకు వెళున్నారని తెలియజేశారు మనకోసం మన రాష్ట్ర అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు పనిచేస్తున్న ముఖ్యమంత్రిని ప్రజలంతా ఆశీర్వదించి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అండగా ఉండాలని కోరారు. అనంతరం పట్టణ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆసరా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కులు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి ముడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ హలీం భాష మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మాజీ చైర్మన్ నాగరాజు రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ నాయకులు జయరాం రెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ చెంగరెడ్డి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగజ్జీవన్ రామ్‌ను నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలి:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : నేటి తరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనందరికీ స్ఫూర్తిదాత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లో పొందుపరిచిన అంశాలను బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన పెద్ద నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని తెలిపారు. మంచి చదువు మంచి ఆలోచనలతో ఎవరి సహకారం లేకుండా మన భారత దేశానికి ఉప ప్రధాని మంత్రిగా ఎదగడం మనందరికీ స్ఫూర్తిదాత అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల భవిష్యత్తు బాగుండాలని ఉద్దేశంతో రాష్ట్రంలో సుమారు 20కి పైగా వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.రాజకీయ పదవులలో కుండా ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్పొరేషన్ చైర్మన్లు అన్ని పదవులలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు ప్రకారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అములు చేస్తున్న సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు మాట్లా డుతూ దేశంలో అంటరానితనం అనేది నిర్మూలించిన ఏకైక వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ ని తెలిపారు. ఇటువంటి మంచి మహనీయులు మన దేశంలో పుట్టడం మనం అందరికీ గర్వకారణం అన్నారు. కులాలు, మతాలు,పార్టీలకు ప్రాంతాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆములు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చేర్పర్సన్ రమ్య మాట్లాడుతూ బలహీన వర్గం లో పుట్టి దేశానికి ఉప ప్రధాని, వివిధ శాఖల మంత్రిగా పని చేసి బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి కి సేవ చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని ఆదర్శంగా తీసుకొని పిల్లలు బాగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి రాష్ట్రానికి సేవ చేయాలన్నారు. అనంతరం దళిత,గిరిజన సంఘాల నాయకులు, జిల్లా లోని దళితుల,గిరిజనుల కు అందించి సేవలకు గుర్తుగా 10 మంది సభ్యుల ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రశంస పత్రంతో పాటు శాలవలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్యలక్ష్మి చిత్తూరు ఆర్డీవో రేణుక ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహులు, గృహ నిర్మాణ సంస్థ పిడి పద్మనాభం, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది మురిగేష్,నాగేశ్వరరావు, డివియంసి. సభ్యులు, బాబు,డేవిడ్, చెంగయ్య, దేవరాజులు, రాజ్ కుమార్, మునస్వామి, వరదరాజులు, దనంజయరావు, దామోదరం, రవి, ముర గయ్య, దళిత,గిరిజన సంఘాల నాయకులు బాలికలు,డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వానికీ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు:నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్రంలో చారిత్రాత్మక సంక్షేమాలు అందించి ఆదరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం కార్వేటినగరం పెద్ద దళితవాడ, చిన్నదళితవాడ, పాతసంతవీధి, ముస్లింకాలనీలలో సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీపీ లతబాలాజీ , మండల కన్వీర్ శేఖర్ రాజు ఆధ్వర్యంలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలు అందుతున్నాయ లేదా అని ఆరా తీశారు. క అనంతరం కాలనీలో మురుగునీటి కాలువలు, సీసీ రోడ్డు, ఇళ్ల స్థలాలు, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని పలువురు మహిళలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే పలువురు విద్యావంతులు డీఎస్సీ కావాలనీ కోరడంతో స్పందించిన ఉప ముఖ్యమంత్రి మేజర్ పంచాయతీకి సుమారు 400 మందికి పద్మసరస్సు వద్ద ఇంటి స్థలాలు సిద్ధం చేస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. అలాగే సీసీ రోడ్లు, మురుగు నీటికాలువలు ఏర్పాటుకు సంబంధిత అధికారులను ఆదేశించి, మురుగునీటి కాలువలపై మూతల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా డీఎస్సీలో అయినా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏదైనా మెరిట్లోనే ఇవ్వడం జరుగుతుందని, అవసరమైతే పలు ప్రైవేటు కంపెనీలలో వారి యొక్క విద్యా అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. ఇప్పటికే గ్రామంలో ప్రతి ఇంటికీ లక్ష నుంచి 6 లక్షల వరకు సంక్షేమ ఫలాలు అందాయని, గుర్తు చేశారు. గత 75 సంవత్సరాల్లో ఎన్నుడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి గ్రామాల్లో ఎక్కడికెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారని, నూటి ఒక్కరూ రాక్షస మనస్తత్వం కలిగిన వారు మాత్రమే ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని పొందుతూ టీడీపీ, జనసేన వారి ప్రలోభాలతో సంక్షేమాలు అందడం లేదని మనస్సు చంపుకుసు చెబుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా వివాహాలు అయిన వారు. ఉద్యోగాలు చేస్తున్నవారు రేషన్కార్డు నుంచి వేరు చేసుకుంటే ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని మంత్రి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమాలు అందించే బాధ్యత ప్రభుత్వం ది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయ రెడ్డి,మునస్వామి, చందురాజు, ఎంపీడీవో మోహన మురళీ, తహసీల్దార్ పుల్లారెడ్డి, ఏపీఎం విజయకుమార్, ఏడీఈ నాగరాజు, హౌసింగ్ ఏఈ యోగేంద్రనాయుడు, ఈవో పీఎస్ మణి,ఉపసర్పంచ్ శాంతి, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, శేషాద్రి, దొరబాబు, సచివాలయ, సిబ్బంది, కార్యదర్శులు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

మహిళలను మహారాణులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం:పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - చౌదేపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేసే ప్రతి అడుగు సంక్షేమం వైపే సాగుతోందని,మహిళలకు ఆర్థిక స్వాలంబన చేకూర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.బుధవారం పుంగనూరు నియోజకవర్గం,చౌదేపల్లి నందు డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రుణమాఫీ పేరుతో మహిళలను మోసం చేశారని,ఆ రుణాలు తీర్చడానికి సిఎం వై.ఎస్ జగన్ నడుం బిగించారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి అనేక పథకాలు ప్రారంభించారని కొనియాడారు. 45 నుండి 60 సంవత్సరాల మహిళలకు ఏ పథకాలు లేవని,వారికి 75 వెలు ఆర్థిక సహాయం చేస్తానని చెప్పి చేయూత పథకం తీసుకొచ్చి అండగా నిలిచారన్నారు.కేవలం పేదరికాన్ని మాత్రమే కొలమానంగా తీసుకుని పథకాలు అందిస్తున్నామన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సిఎం వైఎస్ జగన్ వినూత్నమైన పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని కితాబునిచ్చారు.రైతులు, మహిళలు,యువతను మోసం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని విమర్శించారు.సిఎం జగన్ సంక్షేమం,అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు సాగుతున్నారన్నారు.ఇప్పటికే 2400 కోట్ల రూపాయలతో పుంగనూరు,తంబళ్లపల్లె,మదనపల్లి,పీలేరు నియోజక వర్గాల్లో ఇంటింటికీ కొళాయి ద్వారా నీరు అందిస్తున్నామన్నారు.ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని దేవాలయాలు అన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేశామని వెల్లడించారు.మైనారిటీ సోదరులకు షాదిమహల్ నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరి మద్దతు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉంటుందని స్పష్టం చేశారు.

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతం చేయండి:ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలో ఈ నెల ఏడవ తేదీ శుక్రవారం నుండి 20 వ తేదీ వరకు తలపెట్టనున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పై మండల పరిధిలోని మండల కన్వీనర్లు సచివాలయ కన్వీనర్లు ఎంపీపీ లు ఎంపీటీసీ లు సర్పంచులు జెడ్పీటీసీ వార్డు కన్వీనర్ లకు బుధవారం కుప్పం లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో చిత్తూరు జిల్లా వైసీపీ సమన్వయకర్త చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని ప్రతి గడప వద్దకు వెళ్లి సామాన్య ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పై అదేవిధంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేకుంటే ఎందువల్ల అందడంలేదు తదితర అంశాలపై లబ్ధిదారులకు వివరించాలని ఒకవేళ సంక్షేమ పథకాలు అందని వారికి ప్రత్యేకంగా గుర్తించి వారు అర్హులై ఉంటే ఎందువల్ల సంక్షేమ పథకాలు అందడం లేదు అనే అంశంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం ఎంపీటీసీ లు సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి వైస్ సర్పంచ్ ఏజాజ్ మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా బందార్ల పల్లి పంచాయితీ సర్పంచ్ రాజగోపాల్ బైపరెడ్ల పల్లి సర్పంచ్ ఆనందప్ప ముద్దన పల్లి సర్పంచ్ సికిందర్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయ కన్వీనర్లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగజ్జీవన్‌రాం జయంతి

విశాలాంధ్ర-పలమనేరు: స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహ వద్ద బుధవారం ఉదయం బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.మొదట శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలహారం సమర్పించి అనంతరం బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాస్ గౌరవాధ్యక్షులు ఎక్స్ డి సి సి ప్రెసిడెంట్ సుధాకర్, ప్రెసిడెంట్ పి జె సి బాబు,డాక్టర్ జనార్దన్,లక్ష్మీపతి,శివ,తాతయ్య,కోటి, బలజ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన అర్జున తపస్సు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు లో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో భాగంగా బుధవారం అర్జున తపస్మాన్ కార్యక్రమం అందరినీ అలరించింది. అర్జునుడు తపస్మాన్ ఎక్కే ఘటాన్ని భక్తులు కనులారా తిలకించారు. అర్జున తపస్మాన్ ఘట్టం గురించి భక్తులకు వివరించారు. అర్జునుడు తపస్మాన్ ఎక్కిన తర్వాత నిమ్మకాయలు వేయడంతో నిమ్మకాయల కోసం భక్తులు పోటీపడ్డారు. పలువురు మహిళలు మొక్కలను తీర్చుకున్నారు. భాగవతారని గీతా వాణి హరికథ అందరిని ఆకట్టుకుంది.

ఇంటి పైకి దూసుకెళ్లిన లారీ

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలంలోని గుట్ట కింద వెంకటాపురం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి ఓ ప్రైవేటు సంస్థకు చెందిన టిప్పర్ లారీ ఒక ఇంటిపై దూసుకు వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనలో నరసింహారెడ్డికి చెందిన ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది నరసింహారెడ్డికి ఆయన కుమారుడు జయ కుమార్‌కు గాయాలు అయ్యాయి. భార్యా పిల్లలు సురక్షితంగా బయటపడ్డారు. దీంతో బాధితులు మాట్లాడుతూ ఒక్కగాని ఒక ఇల్లు కూలిపోవడంతో మా కుటుంబం రోడ్డుపై పడిందని మాకు తగిన న్యాయం చేయాలని బాధితులు కోరారు.

వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరం బొందు వీధిలో వెలసి ఉన్న శ్రీసీతా కోదండరామ స్వామి ఆలయం బుధవారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామివార్లను పట్టువస్త్ర. సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు సర్వదర్శన భాగ్యం కల్పించారు. ఈ క్రమంలో భాగంగా ఆలయ నిర్మాదాత కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ముత్తుమునస్వామిరెడ్డి, దేవేంద్రరెడ్డి, ప్రసాదొడ్డి పలువురు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

విశాలాంధ్ర-పలమనేరు: కొత్తగా ఏర్పాటు చేసిన గడ్డురు కాలనీ ఇందిరమ్మ కాలనీలలో కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో నివాసాలలో ఉన్న ప్రజలు ఇళ్ల ముందు గుంత ఏర్పాటు చేసుకొని అందులో మురికి నీరు వదులుకోవడం జరుగుతుంది. కానీ ఆ గుంతల్లో నీరు నిండిపోయి రోడ్ల మీదకు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వ కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు గడ్డురు ఇందిరమ్మ కాలనీ లో రోడ్ల దుస్థితి పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్లలో గురువారం ఉదయం జరుగు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఆధ్వర్యంలో ఆసరా చెక్కులను పంపిణీ చేస్తారని , కార్యక్రమానికి మండలంలోని రాష్ట్ర మరియు జిల్లా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు బూతు లెవెల్ ఏజెంట్లు, సచివాలయ గృహ సారథులు ,సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు, మహిళా సంఘాలు అక్క చెల్లెమ్మలు మంత్రి పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ముగిసిన కొల్లాగుంట జాతర



విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో వెలసి ఉన్న నడివీధి గంగమ్మ జాతర బుధవారం కోలాహలంగా ముగిసింది. ఈ సందర్భంగా మహిళలు ఆనావాయితీ ప్రకారం చిత్తూరు - పుత్తూరు జాతీయ రహదారి పై వెలసి ఉన్న పడివేటమ్మ ఆలయం వద్ద పొంగళ్లు వండి పిండిదీపాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. " అలాగే మంగళవారం రాత్రి కనక మేడాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గ్రామంలో వెలసి ఉన్న నడివీధి గంగమ్మను పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి గ్రామ వీధుల్లో మేళ తాళాల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర "హారతులు పట్టి మొక్కులు కున్నారు.ఈ రమంలో బాగంగా మహిళలు వెయ్యికళ్లదుత్తలు మోసి మొక్కులు తీర్చుకున్నారు. యువత వివిధ రకాల వేషకాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

ఈ గుంతలు పూడ్చేదెన్నడో...?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఈ చిత్రం చూడండి. శ్రీకాళహస్తి పట్టణం బజారువీధిలోని దృశ్యమిదీ. మాడ వీధుల్లో భూగర్భ విద్యుత్ ఏర్పాటు చేయడానికి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మునుపే అధికారులు పనులకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలలోపే ఈ పనులు పూర్తి చేస్తామని అప్పట్లో ప్రకటించారు. నెహ్రూవీధి,నగరివీధి,తేరువీధుల్లోకొంతమేరపనులుచేశారు.బ్రహ్మోత్సవాలు రావడంతో అప్పట్లో పనులు ఆపేశారు. ఉత్సవాల తరువాత ఈ పనులు మళ్లీ ప్రారంభిం చారు. ప్రస్తుతం ఈ పనులు బజారువీధిలో చేస్తున్నారు. మాడవీధుల్లో నిత్యం విపరీతంగా ట్రాఫిక్ ఉంటుంది. భూగర్భ విద్యుత్ పనులు వేగవంతంగా చేయక పోవడంతో ఈ సమస్య మరింత జటిల మవుతోంది. ఇదిలా ఉండగా దుకాణాల ముందు తీసిన గోతులను పూడ్చక పోవడంతో వారు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. కొనుగోలు దారులు దుకాణాల్లోకి వెళ్లడానికి దారి లేక పోవడంతో వ్యాపారాలు జరగడం లేదు. చాలా రోజుల పాటు పనులు ఆలస్యం చేస్తే తమకు వ్యాపారాలు ఎలా జర గాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పం దించి ఈ భూగర్భ విద్యుత్ ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తిత చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటింటికి మీబొజ్జల కార్యక్రమం విజయవంతంకావాలి

- గంగమ్మకు పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తలపెట్టిన మీ ఆశీర్వాదం కోసం "ఇంటింటికి మీ బొజ్జల" కార్యక్రమం విజయవంతం అవ్వాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జి.విజయ్ కుమార్ టిడిపి నాయకులు నల్ల గంగమ్మకు పూజలు నిర్వహించారు. బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని నల్ల గంగమ్మ దేవస్థానం నందు బొజ్జల సుధీర్‌రెడ్డి చేపట్టిన 'ఇంటింటికి మీ బొజ్జల" కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ అభిషేకం, అర్చన చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జి.విజయ్ కుమార్ నల్ల గంగమ్మ గుడి అధ్యక్షులు, తిరుపతి పార్లమెంటు కమిటీ కోశాధికారి కంత రమేష్, తిరుపతి పార్లమెంటు కమిటీ రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్ రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ మెంబర్ గోపీనాథ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రసాద్ రావు, గంధం నేని రాజేందర్ నాయుడు, ఆర్ముగం, సురేష్ నాయుడు, గుత్తా విజయ్ కుమార్, భాస్కర్ గౌడ్, శివారెడ్డి , దొరబాబు, అనిల్ కుమార్, గోవిందు,సురేష్,నింద్ర సుధాకర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరుల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - తిరుపతి : వడ్డెరలకు అన్నింటా ప్రాధాన్యమిచ్చి వడ్డెరల సంక్షేమానికి కృషి చేయాలని శ్రీ బాలాజీ వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని జీవకోనలో శ్రీ బాలాజీ వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వడ్డెర అసోసియేషన్ అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ వడ్డెరలను నేడు చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. వడ్డేరులకు ఇంటి స్థలాలు, వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, రాజకీయపరంగా ప్రాధాన్యత ఇవ్వాలని, వడ్డెరుల సంక్షేమానికి కట్టుబడి కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరల సంక్షేమం కోసం అసోసియేషన్ కృత నిశ్చయంతో పనిచేస్తుందని అసోసియేషన్ గౌరవ సలహాదారు విడగొట్టి రమణ స్పష్టం చేశారు. నూతన కమిటీలో కార్యదర్శిగా చంద్రయ్య, వెంకటసుబ్బయ్య, కోశాధికారిగా బండి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులుగా మదన్మోహన్ సుబ్బరాయుడు జగన్నాథం మోహన్ బాలాజీ, లీగల్ అడ్వైజర్ గా మోహన్, కీర్తిశంకర్ వెంకటప్పను ఎన్నుకున్నామన్నారు.

టాటా కెన్సర్ తిరుపతి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర- చిల్లకూరు: టాటా కేన్సర్ కేర్ తిరుపతి, తిరుమల మిల్క్ వారి ఆధ్వర్యంలో బూదనం గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేసారు. వైద్యులు భార్గవ, రెట్ట పల్లి యంఎల్ హెచ్ పి ముత్యాలమ్మ, ఎఎన్ యం ప్రశాంతి , ఆశాలు కత్తి రమణమ్మ, అద్దంకి సుబ్బమ్మ , ముత్యాపు సుజాత , సమన్వయకర్త రెడ్డి కుమారి , టాటా సంస్థ ఉద్యోగి పారిచెర్ల మస్తాన్ లు వైద్య శిబిరం విజయవంతం చేసారు. ప్రముఖ ఆడిటర్, వ్యాపారవేత్త, బూదనం సాయి బాబా ఆలయ వ్యవస్థాపకులు, దానశీలి సూరానేని రామచంద్రరావు తమ సహయ సహకారాన్ని అందించారు. తిరుమల పాల ఫ్యాక్టరీ హెచ్ ఆర్ మేనేజర్ హరినాథ రెడ్డి వైద్య శిబిరం ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బాబు జగజీవన్‌రావమ్ ఆసయ సాధన కోసం పనిచేసినప్పుడే నిజమైన నివాళి

– సిపిఐ, సిపిఎం

విశాలాంధ్ర - తిరుపతి : బాబు జగజీవన్‌రావు ఆశయ సాధన కోసం పనిచేసినప్పుడే వారికిచ్చే నిజమైన నివాళి అని వామపక్ష పార్టీ నాయకులు అన్నారు. బాబు జగజ్జీవన్‌రావు 115వ జయంతి సందర్భంగా సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో బాబు జగజీవన్‌రావు విగ్రహా నికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ తన విద్యార్థి దశ నుంచి అంటరాని తనం పై పోరాడినటువంటివారు బాబు జగజ్జీవన్ రావుగారు అని భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం సామాజిక న్యాయం సమానత్వం కావాలని అహర్నిశలు పోరాటం చేశారు అని అన్నారు.తన గుడి బడి బావి అందరికీ చెందినప్పుడే సామాజిక న్యాయం ఉంటుందని జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. తను అనేక సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా దేశానికి సేవలు అందించారని అంబేద్కర్ రాజ్యాంగ కమిటీ చైర్మన్ కావడానికి ప్రధాన పాత్ర పోషించి తోడ్పాటును కూడా అందించారని తెలిపారు. వివిధ హోదాలలో ప్రభుత్వంలో పని చేయడం జరిగిందని ఆయన కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ దేశంలో కార్మికులకు సంబంధించిన చట్టాలను తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. ఈ దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రావు కలలుగన్న విధంగా వారి ఆసియా సాధన కోసం మనమందరం పనిచేయాల్సిన అవసరం ఏర్పడిందని దేశంలో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆజాదిక అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న ఇంకా ఈ భారత దేశంలో కుల వివక్షత పెరిగిపోయి రోజురోజుకీ దళితుల మీద , మైనార్టీల మీద దాడులు పెరిగిపోతున్నాయని వాపోయారు.అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు బాబు జగజీవన్ రావు గారికి పూలమాలలు వేయడంతో పాటు వారి ఆశయ సాధన కోసం పనిచేసినప్పుడే నిజమైన నివాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీసీ జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ, కత్తి రవి, ఎన్ శ్రీరాములు, నాగభూషణం, జింక నాగరాజు, పద్మనాభరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జై చంద్ర, నరేంద్ర, మాధవ్ కృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

డా.బాబు జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో నడవాలి : ఆచార్య గాలి వినోద్ కుమార్

విశాలాంధ్ర - తిరుపతి : ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని దేశానికి ఉప ప్రధానిగా ఎదిగిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ సామాజిక అంతరాలను తొలగించేందుకు ఎంతగానో కృషి చేశారని, వారి అడుగుజాడల్లో అందరం నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైదరాబాద్ లోని ఉస్మానియా వర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ లా డీన్ ఆచార్య గాలి వినోద్ కుమార్ కోరారు. జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆచార్య గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ 52 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో తరతమ భేదాలు లేకుండా అందరికీ విశేషంగా సేవలందించిన అజాతశత్రువు శ్రీ జగ్జీవన్‌రామ్ అన్నారు. పాఠశాల వయసులోనే రెండు కుండల విధానాన్ని వ్యతిరేకించారని, రిజర్వేషన్‌లో వచ్చే స్కాలర్‌షిప్ కాదని మెరిట్ స్కాలర్‌షిప్ పొందిన మేధావి అని కొనియాడారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా దేశంలో హరిత విప్లవం తీసుకొచ్చి దిగుబడులు పెంచిన ఘనత వారికే దక్కుతుందన్నారు.అదేవిధంగా హైదరాబాద్ లోని ప్రభుత్వ సిటి కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు డా. కోయి కోటేశ్వరరావు, తిరుపతి క్రైమ్ సిఐ (వి.సుమతి ప్రసంగించారు.అంతకుముందు టిటిడి అధికారులు శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విశేష సేవలందించిన పలువురికి జ్ఞాపికలు, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం మొదట్లో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కళాకారుడు డా.ఎం.భిక్షు నాయక్ బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు స్నేహలత, ఆనందరాజు, శ్రీమతి జగదీశ్వరి, ఇఇ మనోహరం ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శం : గౌడపేరు చిట్టిబాబు

విశాలాంధ్ర - తిరుపతి : స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, రాజకీయవేత్తగా భారతదేశ అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన మహోన్నత వ్యక్తి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కో చైర్మన్ గౌడపేరు చిట్టిబాబు అన్నారు. బుధవారం జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని కేశవాయన గుంటలోని పార్కులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ బీహార్ లోని వెనుకబడిన వర్గంలో జన్మించి అత్యున్నత స్థాయికి ఎదిగిన ఆయన అందరి ఆప్యాయతను పొంది బాబూజీ గా పిలవబడ్డారని అన్నారు. కేంద్రంలోనూ, కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత పదవులు అధిష్టించినా వాటికి వన్నె తెచ్చేలా పనిచేశారని తెలిపారు. నేటితరం విద్యార్థులు, రాజకీయ నాయకులు సైతం ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో 8 మంత్రి పదవులు నిర్వహించి, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, భారత ఉప ప్రధానిగా ఆయన పనిచేసిన తీరు అందరికీ ఆదర్శమన్నారు. కాంగ్రెస్ కమిటీ తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమటం వెంకట నరసింహులు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి లీలా శ్రీనివాస్, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్రబాబు, డిసిసి కార్యదర్శి గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ సైన్స్‌లో స్వాతికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర- తిరుపతి: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగం పరిశోధక విద్యార్థి పి. స్వాతికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ విభాగం డీన్ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగాపు ఆచార్యులు ఎస్. జ్యోతి మార్గదర్శకత్వంలో " ఐడెంటిఫైయింగ్ డయాబెటిక్ రెటీనోపతి యూజింగ్ బిగ్ డేటా అనలైటిక్స్ బేస్డ్ ఆన్ లాంగ్ నాన్ కోడింగ్ అండ్ సర్కులర్ ఆర్ఎన్ఏ 'ఎస్ " అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఇందుకుగాను ఆమెకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు వెల్లడించారు. స్వాతి పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన వ్యాసాలను ప్రచురించినట్లు తెలిపారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించినట్లు వెల్లడించారు. పి. స్వాతికి డాక్టరేట్ డిగ్రీ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

ఘనంగా బాబు జగజ్జీవన్ రావ్ జన్మదినబవేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రావ్ జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక సరస్వతి బాయ్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ మాస్టర్లు ఎస్ కె అజారుద్దీన్, సుబ్రమణ్యం, ధనుష్, స్కౌట్స్ పాల్గొన్నారు.

బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిల్లకూరు: భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను యంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దళితులు, బహుజనులు , పేదలు మరియు అణగారిన వర్గాల వారి అభివృద్ధి కోసం చివరి వరకు పాటు పడ్డారు. యంపిడివో కార్యలయం ఉద్యోగి దూర్జటి సునీల్ మాట్లాడుతూ జగజ్జీవన్ ఆశయాలు సాదించేందుకు ప్రయత్నం చేయడమే మనం ఆయనకు అర్పించే ఘన నివాళి అని అన్నారు. కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మాతృదేవోభవ

విశాలాంధ్ర- నాయుడుపేట: నాయుడుపేట శ్రీచైతన్య స్కూల్ లో బుధవారం తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమాన్ని ఏజీఎం శ్రీకాంత్ గారు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి రవీంద్ర మాట్లాడుతూ ఆది గురువైన తల్లిని గౌరవించే మన భారతీయ సంస్కృతిని విద్యార్థులు కాపాడాలని సూచించారు, విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడే మానవీయ విలువలను గౌరవించడం తల్లిదండ్రుల నుంచే అలవడు తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీనివాసులు, శ్రీదేవి, రేఖ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



రాజకీయ పరిణితి చెందిన వ్యక్తి జగజ్జీవన్‌రామ్

ఇన్‌ఛార్జి మునిసిపల్ కమిషనరు పి. వెంకట రమణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్వాతంత్ర సమరయోధులుగా గట్టి పోరాటాన్ని ఇచ్చి, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తిగా, రాజకీయ పరిణితి చెందిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ అని ఇన్‌ఛార్జి మునిసి పల్ కమిషనరు పి. వెంకట రమణ అన్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘము నందలి బుధవారము బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్‌ఛార్జి మునిసిపల్ కమిషనరు పి. వెంకట రమణ మాట్లాడు తూ స్వాతంత్ర సమరయోధులుగా గట్టి పోరాటాన్ని ఇచ్చి, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తిగా, రాజకీయ పరిణితి చెందిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. స్నేహ భారత్ సభ్యులు శంకరయ్య మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ లో వున్న సుగుణాలు సానుకూల దృక్పథము చర్చించడము, ఒప్పించడము, కార్యశీలక నిండినటువంటి వ్యక్తిత్వము బాబు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. సదరు కార్యక్రమము నందలి రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పి. రవికాంత్, బాల చంద్రయ్య, సిబ్బంది అల్లూరయ్య, హుస్సేన్, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

-డాక్టర్ కుసుమ కుమారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని మాల మహానాడు జాతీయ కార్యదర్శి, మహిళా విభాగం అధ్యక్షురాలు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను దక్షిణ భారత చైర్ పర్సన్ డాక్టర్ కె.కుసుమ కుమారి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 115 జయంతి వేడుకలు బుధవారం తిరుపతి నగరం బైరాగపట్టెడలో గల జగ్జీవన్ రామ్ పార్క్ లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ కుసుమ కుమారి, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, రాష్ట్ర పరిశీలకులు వెంకటేష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుసుమ కుమారి మాట్లాడుతూ... సంఘసంస్కర్తగా, పరిపాలన దక్షుడిగా అఖండ భారతానికి విశేష సేవలందించిన గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. బలహీనవర్గాలు ఐకమత్యంగా ఉండాలని... ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆమె కోరుకున్నారు. రిజర్వేషన్లు అమలులో లేని కాలంలోనే ఈ సమస్యను గుర్తించిన మహానుభావులు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఆ కాలంలోనే జీవితాల నుంచి తెలుసుకున్న సంఘటనలపై ప్రశ్నించడం వల్లనే గొప్పవాళ్లుగా కీర్తించబడ్డారన్నారు. నేడు ఆయన బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. చదువుకున్న రోజుల్లో రెండు కుండల సిద్ధాంతాన్ని వ్యతిరేకించారని , బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం , కలకత్తా విశ్వవిద్యాలయం లో విద్యనభ్యసిం చారని అన్నారు. డా.బాబు జగ్జీ వన్ రామ్ విద్య ఉండబట్టే ప్రశ్నించే తత్వం వస్తుందని గ్రహించిన వ్యక్తి అని అన్నారు. అతి చిన్న వయసులోని భారత ఉప ప్రధానిగా , వలు శాఖల మంత్రి గా సుదీర్ఘ కాలం పనిచేసే అనేక మార్పులు తీసుకువచ్చిన ఘనత ఆయనదేనన్నారు. ఇలా ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించిన ఆయన మనకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. కాగా జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని తిరుపతి మాజీ శాసనసభ్యురాలు సుగుణమ్మ జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ చైర్మన్ కోటేశ్వరబాబుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

యువత ఆధ్యాత్మికం పైపు నడవాలి : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: యువత విద్యార్థి దశ నుంచే ఆధ్యాత్మికం వైపు నడవాలని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం శుకబ్రహ్మాశ్రమంలో 25 సంవత్సరాల వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఆశ్రమం పీఠాధిపతులు విద్యా స్వరూప నందగిరి స్వామి ఆశీస్సులు తీసుకొ న్నారు. ఆశ్రమం లో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తన వంతుగా రూ.లక్ష నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి చిన్న విషయానికి మదనపడి ఆత్మహ త్యలకు పాల్పడుతున్న యువత ఆధ్యాత్మికం వైపు మక్కువ చూపి... రామాయణం, మహాభారతం, భగవద్గీత వంటి పవిత్రమైన ఇతిహాసాలపై అవగాహన కలిగి ఉంటే ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం దొరుకుతుందన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో శుకబ్రహ్మాశ్రమం ఆధ్వర్యంలో పేదలకు కంటి ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రసాద్ నాయుడు, దశరథ రామ్ రెడ్డి, రత్నం రెడ్డి, పెరుమాళ్ రెడ్డి, మాజీకౌన్సిలరుకంతాఉదయ్ కుమార్, మునికృష్ణ, రమణారావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని ఆయన దేశానికి చేసిన సేవలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్మరించుకున్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయితీ పరిధిలోని స్టాఫ్ క్వార్టర్స్ వద్దనున్న బాబూజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్ రామ్ బడుగు,బలహీన వర్గాల వారి ఆర్థికాభివృద్ధికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని చెవిరెడ్డి అన్నారు.దేశ రాజకీయ చరిత్రలో ఆయన జీవితం చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు బాబూజీ అని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ ఆర్థిక పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతిగా వ్యవహరించారని స్పష్టం చేశారు. బాబూజీ స్ఫూర్తితో జగనన్న ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని, భారత దేశం ఆశ్చర్యపోయే రీతిలో సంక్షేమ పథకాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని వెల్లడించారు.

ప్రజలను కడుపులో పెట్టి చూసుకుంటా

బొజ్జల కుటుంబానికి చెడ్డ పేరు రానివ్వను - అభివృద్ధే అజెండాగా ముందుకు పోతా

- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: "చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో... నారా లోకేష్ స్ఫూర్తితో... రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా శ్రీకాళహస్తిలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టాను. తెలుగుదేశం పార్టీ గెలుపు బాధ్యత ను ప్రజలే తీసుకోవాలి. ఎమ్మెల్యే అయితే ప్రజలను కడుపులో పెట్టుకుని చూసుకుంటా. నాన్న, చిన్నాన్నకు ఎటువంటి పరిస్థితిలో చెడ్డ పేరు రానివ్వను. అభివృద్ధే అజెండాగా ముందుకు పోతా. మా కుటుంబానికి అండగా నిలిచిన కార్యకర్తలందరికీ అండగా ఉంటా. అందుకే మీ ఆశీస్సుల కోసం మీ ఇంటి ముంగిటకు వచ్చాను. పెద్ద మనసుతో నన్ను ఆశీర్వదించండి" అని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమానికి బుధవారం ఆయన తొట్టంబేడు మండలం చిన్నసింగమాలలో శ్రీకారం చుట్టారు. మొదట శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో తల్లి బొజ్జల బృందమ్మ, కుటుంబ పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం తన సతీమణి రిషితతో కలసి శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. అక్కడ నుంచి నేరుగా చిన్నసింగమాలకు చేరుకుని వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఆలయంలో స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తరువాత చిన్నసింగమాలలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం కోసం తనను ఆశీర్వదించాలని వారిని కోరుకున్నారు. ఇంటింటి ప్రచారం తరువాత చిన్నసింగమాల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రసంగించారు. చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టానని చెప్పారు. సార్వత్రిక ఎన్నికలు ఇంకా ఏడాది ఉన్నాయని... అప్పటి వరకు ప్రజల్లోనే ఉండాలనే ఉద్దేశ్యంతో 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నారా లోకేష్ ఎండకు, వానకు తిరుగుతుంటే మనం ఇంట్లో కూర్చోవడం మంచిది కాదన్నారు. ఆయనలా ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. అందుకే తాను కూడా ఇంటింటికీ తిరగాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. ప్రతి ఇంటికీ వెళ్లాలని... ప్రతి తల్లి బాధ తెలుసుకో వాలని... ప్రతి నిరుద్యోగిని కలుసుకోవాలని... ఎక్కడ సమస్యలు ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. తెలుగుగంగ కాలువలో పూడిక తీసి ఎన్ని రోజులైంది...? గ్రావిటీ నీరు వచ్చి ఎన్ని రోజులైందో నేటి పాలకులు పట్టించుకన్నారా అని ఆయన ప్రశ్నించారు. టీడీపీ సానుభూతి పరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారని ఆయన ఆరోపిం చారు. శ్రీకాళహస్తి శాసనస భ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి అనేక అక్రమాలకు పాల్పడుతు న్నారన్నారు. బావమరిది ఒకవైపు... ఎమ్మెల్యే మరోవైపు నిత్యం సెటిల్ మెంట్లు చేస్తున్నారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యేను గురించి మాట్లాడటం వృథా అన్నారు. అందుకే శ్రీకాళహస్తిలో మళ్లీ గోపాలన్న పాలన రావాలన్నా... రామరాజ్యం కావాలన్నా... ఆకాశంలో ఉన్న శివుడు మళ్లీ శ్రీకాళహస్తీ శ్వర ఆలయంలోకి రావాలన్నా తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. టీడీపీ గెలుపు బాధ్యత తనపై ఎంత ఉందో... ప్రజలపై అంత కంటే ఎక్కువగా ఉందన్నారు. ఎన్నికలకు ఏడాది మాత్రమే సమయం ఉన్నం దున టీడీపీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని ఆయన కోరారు. ఇక శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమ నిర్వాహకులు కడుపు మంటతో రగిలి పోతున్నారని... పాలకులు వారి నుంచి మామూళ్ల కోసం ఒత్తిడి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. తొట్టంబేడు మండలంలో కజా రియా, గ్రీన్ ప్లై వంటి పరిశ్రమలు తెచ్చిన ఘనత బొజ్జల గోపాల కృష్ణారెడ్డిదే అన్నారు. ఆయన ముందు చూపు కారణంగా ఎంతో మందికి ఉపాధి లభించడంతో పాటు... పరిశ్రమల సమీపంలో భూములు ధరలు బాగా పెరిగాయన్నారు. తన తండ్రి కష్టప డితే ప్రస్తుతం ఫలితం వేరే వారు అనుభవిస్తున్నారన్నారు. ఇక వైసీపీ అధికారంలోకి వచ్చాక శ్రీకాళహస్తిలో తెలుగుదేశం పార్టీ నేతలపై అనేక అక్రమ కేసులు పెట్టారన్నారు. తనపై కూడా ఇప్పటి వరకు 16 కేసులు అక్రమంగా బనాయించారన్నారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిన వారిని ఎటువంటి పరిస్థితుల్లో క్షమించ బోమన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వీరిపై తప్ప కుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక కష్టకాలంలో తమ కుటుం బానికి... పార్టీకి అండగా ఉన్న వారందరినీ ఆదకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. చిన్నసింగమాల గ్రామం అంటే తమకు సెంటిమెంటు ఉందన్నారు. తయ కుటుంబం ఎపుడు ఎన్నికల ప్రచారం మొదలు పెట్టినా చిన్నసింగమాల వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేసి ప్రారంభిస్తామన్నారు. అయితే గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి ప్రారం భింక పోవడంతో ఓటమి చవి చూడాల్సి వచ్చిందని ఆయన అభిప్రా యప డ్డారు. వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే... చిన్నసింగ మాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సభ అనంతరం పెద్దసింగమాల, చిన్న కన్నలిలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈగ్రామాల్లో ప్రజలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి బ్రహ్మ రథం పట్టారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషిత, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు, రాష్ట్ర కార్యదర్శులు గుమ్మడిపూడి దసరాధచారి, రెడ్డివారి గురువారెడ్డి, చెంచయ్యనాయుడు, కోడూరు బాలసుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, గ్రామ నాయకులు గుర్రప్ప, సర్పంచ్ మాధవి, సునీల్, కమల్ నాద్, శ్రీనివాసులు నాయుడు, జగదీశ్వరయ్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

In The Court of the V th Addl. District Judge: Tirupathi
A.S.No. 155/2016

Chukka Sankaraiah@Chukka Sankaraiah Chetty ..Appellant
Vs.
Chukka Subramanyam @ Subramanyam Chetty & Others ....Respondents

APPEAL NOTICE TO THE RESPONDENT No. 1 to 10 and 12 to 17

1). Chukka Subramanyam @ Subramanyam Chetty, S/o. Sadasivaiah, Cultivation,
2). Chukka Siva Prasad @ Prasad, S/o. Chukka Subramanyam, Cultivation,
3). Chukka Doraswamy @ Doraswamy Chetty, S/o. Basavaiah @ Basavaiah Chetty,
4). Chukka Chengalrayulu, S/o. Doraswamy @ Doraswamy Chetty, Cultivation, 5). Chukka Madhu Babu, S/o. Subramanyam, Cultivation,
6). Chukka Yaswanth S/o. Chukka Subramanyam, Employee,
7). Chukka Sekhar, S/o. Ramachandraiah, Cultivation,
Respondents 1 to 7 are residing at Padiredu Village & Post, Vadamalapet Mondial, Chittoor District.
8). Depuri Umapathi, S/o. Guruyswamy Naidu, residing at Vadamalapeta Village & Post, Vadamalapeta Mandal, Chittoor District.
9). Meravala Umasankar, S/o. M. Ramaiah, residing at at Kadiri Mangalam Village, Vadamalapeta Post & Mandal, Chittoor District.
10). C.D. Gajednra, S/o. late Bolleni Subramanyam Naidu, Cultivation, residing at Padiredu village & Post, Vadamalapeta Mandalam, Chittoor District.
11). Poola Venkatarathnam, s/o. not known (Died)
12). Bolleni Ganesh, S/o. late B. Subramanyam Naidu, Medical Practitioner, residing at Vadamalapeta Village & Post, Vadamalapeta Mandalam, Chittoor District.
13). Kankanala Rajamma, W/o. not known, D/o. Bolleni Subramanyam Naidu, residing at Padiredu villagef & Post Vadamalapeta Mandalam, Chittoor District.
14). Chukka Subramanyam, S/o. Chukka Krishnaiah @ Krishnaiah Chetty,Cultivation, residing at Padiredu Village and Post, Vadamalapet Mandalam, Chittoor District.
15). S.Yesoda husband name not known, daughter of B.Subramanyam Naidu, dependent, residing at Padiredu village and Post, Vadamalapet Mandal, Chittoor District.
16). K. Leelavathi, husband name not known, dependent, residing at Padiredu Village & Post, Vadamalapet Mondial, Chittoor District.
17). B. Ramanaiah, S/o. not known, Cultivation, residing at Padiredu Village and post, Vadamalapet Mandal, Chittoor District.

Whereas the appellant filed above appeal against the respondents aggrieved that decree in O.S.No.45/2012 on the file of senior civil judge puttur and the appeal posted to 13.04.2023 for your appearance you shall appear on 13.04.2023 at 10.30 AM either in person or by advocate, If you fail to appear the case will be decided in your absence.

K.AJAY BABU, Advocate, Tiirupathi.